క్లుప్తంగా

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



సమావేశంలో వివిధ పార్టీల నేతలు

చేవెళ్ల: ఎన్నికల నిర్వహణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని డిప్యూటీ తహసీల్దార్‌లు శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖర్ కోరారు. సోమవారం చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నాయకులు ఇచ్చిన సలహాలు సూచనలు సేకరించారు. నియోజకవర్గ పరిధిలో మొత్త 298 పోలింగ్ బూత్‌లు 167 పోలింగ్ స్టేషన్లున్నాయని చెప్పారు. పాత పోలింగ్ స్టేషన్ల లొకేషన్ మార్చాలంటే అన్ని పార్టీలు ముందుగానే సమాచారం అందించాలన్నారు. బూత్, స్టేషన్లకు సంబంధించి అభ్యంతరాలుంటే వెంటనే చెప్పాలన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

ఉపసర్పంచ్ శ్రీనివాస్

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని రేగడిదోస్వాడ ఉప సర్పంచ్ గుండాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన గ్రామంలో నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి రూ.51వేలు విరాళం సర్పంచ్ రాములు, మాజీ సర్పంచ్ మల్లారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు భక్తి భావం పెంపొందించుకోవాలని సూచించారు.

కంటి సమస్యలపై జాగ్రత్త అవసరం

లయన్ డాక్టర్ రెడ్యానాయక్

షాద్‌నగర్‌రూరల్: ప్రతీ ఒక్కరు కంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని లయన్ డాక్టర్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం పట్టణ సమీపంలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్(ఎఫ్‌సీఎన్) సేవాశ్రమంలో భవాని కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత కంటి పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ రెడ్యానాయక్ మాట్లాడుతూ.. కంటి వైద్యుల సలహాలను పాటించి జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ సందీప్, ఎఫ్‌సీఎన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ఏర్పాటు అభినందనీయం

సర్పంచ్ శకుంతల

షాబాద్: గ్రామీణ ప్రజలకు తాగు నీటిని సరఫరా చేసేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని తిమ్మారెడ్డిగూడ సర్పంచ్ శకుంతల అన్నారు. సోమవారం మండల పరిధిలోని గ్రామంలో బాలవికాస్ స్వచ్ఛంద సంస్థ వారి సహ కారంతో (ఏటీడబ్ల్యూ)ఎనీ టైం వాటర్ ప్లాంట్‌ను సంస్థ ఆర్గనైజర్లు ప్రతాప్‌రెడ్డి, వినోద్‌లతో కలిసి ప్రాంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు తాగునీటికోసం గ్రామస్తులు ఇంటింటికీ రూ.500 చందా వే సుకున్నట్లు తెలిపారు. మండల సహకార సంఘం వైస్ చైర్మన్ మల్లేశ్, ఎంపీటీసీ స భ్యురాలు సునీత, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మ ద్దూరు పాండు, వార్డు సభ్యులు సురేశ్, పుష్పలత, మాణేయ్య, అశోక్, నర్సింహులు, రాజు, బాలరాజ్, శేఖర్ తదితరులున్నారు.

వర్గీకరణ చేపట్టి చట్టబద్ధత కల్పించాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సురేశ్

కేశంపేట: కేంద్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేపట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ గ్యార సురేశ్ అన్నారు. సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీను ఆధ్వర్యంలో సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ.. మంగళవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా మహేశ్వరం మండల కేంద్రంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. షాద్‌నగర్ ఇన్‌చార్జి రవికుమార్, కిష్టయ్య, రాంచంద్రయ్య, యాదయ్య, చిన్నమల్లయ్య, రమేశ్ పాల్గొన్నారు.

'విశ్వరూప మహాసభ'ను విజయవంతం చేయండి

కొత్తూరు: ఆగస్టు 2న మహేశ్వరం నియోజకవర్గంలో నిర్వహించనున్న విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ సోమవారం కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావన్, మల్లేశ్, మైసయ్య, భిక్షపతి, సత్యం పాల్గొన్నారు.

క్రైస్తవుల శాంతి ర్యాలీ

చేవెళ్ల: మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని క్రైస్తవ సంఘాల పాస్టర్లు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని మౌంట్‌కార్మెల్ ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని క్రైస్తవ సంఘాలు అన్ని కలిసి శాంతి ర్యాలీ నిర్వహించాయి. ఈ సందర్భంగా వారు ర్యాలీగా వెళ్లి ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గం అధ్యక్షుడు అబ్రహం, కార్యదర్శి పాస్టర్ సామేలు, ఐదు మండలాల కమిటీ ప్రెసిడెంట్లు లెజయాజర్, రమేశ్, డానియల్, జేమ్స్, సామిలు, పురుషోత్తం పాల్గొన్నారు.

రూ.50వేల పరిహారం ఇవ్వండి

- రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి
- కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు వసంతం డిమాండ్



గుండాలలో వర్షానికి పాడైన పంటలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల: వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు సున్నపు వసంతం, నియోజకవర్గ సమన్వయ సమితి అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. మండలంల పరిధిలోని గుండాలలో సోమవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పంటలను పరిశీలించారు. పీఏసీఎస్ చైర్మన్లు డి.వెంకటర్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, డీసీసీ నాయకులు పెంటయ్యగౌడ్ తదితరులతో రైతుల పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గుండాలలోని రైతులు యాలాల వెంకట్‌రెడ్డి, మోహన్‌రెడ్డి సాగు చేసిన టమాట, క్యాబేజీ, క్యారెట్, కాలీఫ్లవర్ పంటలను పరిశీలించారు. పంటలు పూర్తిగా కుల్లిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాధికారులు పంటనష్టం అంచనా వేసి నివేదికను త్వరితగతిన ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచులు డి.గోపాల్‌రెడ్డి, మల్లేశ్, ఎంపీటీసీ సభ్యుడు రాములు, ఉప సర్పంచ్ యాదయ్య, నాయకులు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, రాములు, పి.ప్రభాకర్, సుశాంత్, కరుణాకర్‌రెడ్డి, గోపాల్, మధుసూదన్‌రెడ్డి, హనీఫ్, శ్రీనివాస్, మాణిక్యం, రవీందర్‌రెడ్డి, దారెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

పీసీసీ చేవెళ్ల నియోజకవర్గ సభ్యుడు సిద్దేశ్వర్



పార్టీ నాయకులతో సమావేశమైన సిద్దేశ్వర్

శంకర్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు మరింత కష్టపడి పనిచేయాలని పీసీసీ చేవెళ్ల నియోజకవర్గం సభ్యుడు రాచమల్ల సిద్దేశ్వర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని మోకిల గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చేవెళ్ల నియోజకవర్గ టికెట్ ఆశిస్తున్నానని.. పార్టీ ఎవరికి టికెట్ కేటాయించినా వారి గెలుపునకు కష్టపడి పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మోకిల పీఏసీఎస్ చైర్మన్ గోపాల్, మాజీ సర్పంచ్ అడివయ్య, సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, ఖాదర్ పాషా, నయీం, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యుడు శేఖర్, కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు సత్యం, నాయకులు వెంకటేశ్, బి.శేఖర్, రాఘవేందర్, రాజు, నర్సింలు, శ్రీనివాస్. యాసిన్, ఆజామ్, సిరాజ్, అనిల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

నందిగామ: మండల కేంద్రంలోని 7వ వార్డులో కొంత కాలంగా తాగునీటి సమస్యతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను గమనించిన ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ తన సొంత డబ్బుతో ఇటీవల బోరును వేయించాడు. బోరులో పుష్కలంగా నీరు రావడంతో సోమవారం మోటరును బిగించి ప్రారంభించారు. దీంతో కాలనీలో గత కొంత కాలంగా నెలకొన్న తాగు నీటి సమస్య నెరవేరిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చంద్రపాల్ రెడ్డి, బొమ్మగాళ్ల నర్సింహులు, సుమన్, జంగయ్య, జనార్దన్, స్వామి, శ్రీను, మహిపాల్,ప్రేమ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో విలీనానికి ఒప్పుకోం

- ఆర్డీఓకు విన్నవించిన పలు గ్రామాల నాయకులు
- మంత్రి, ఎమ్మెల్యేకు వినతుల వెల్లువ



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చేవెళ్ల: గ్రామస్తుల అభిప్రాయం సేకరించిన తర్వాతే మున్సిపాలిటీలో తమ గ్రామాలను విలీనం చేయాలని పలుగ్రామాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం ఆర్డీఓ సాయిరాంను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం దేవుని ఎర్రవల్లి, ఊరేళ్ల, పామెన, కేసారం, ఇబ్రహీంపల్లి, దామరగిద్ద, మల్కాపురం గ్రామాల నాయకులు మాట్లాడుతూ.. చేవెళ్ల మున్సిపాలిటీగా మార్చేందుకు తమకు అభ్యంతరం లేదని తమ గ్రామాలను మాత్రం విలీనం చేయొద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, బక్కయ్య, చంద్రయ్య, నాయకులు విఠల్‌రెడ్డి, శ్రీనివాస్, గోపాల్, మధుసూదన్ రెడ్డి, తదితరులున్నారు. మల్కాపురం గ్రామస్తులు సరన్పంచ్ శేరి శివారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సబితా రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యను కలిసి మున్సిపాలిటీలో కలుపద్దని కోరారు. అనంతరం ఊరెళ్ల గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసి తమ సమస్యను వివరించారు.

రేపు ధర్నా

మున్సిపాలిటీలో గ్రామాల విలీనానికి వ్యతిరేకంగా ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు చేవెళ్ల మండల కేంద్రంలో ధర్నా చేపట్టేందుకు నిర్ణయించామన్నారు.

దొంతాన్‌పల్లి గ్రామస్తులు..

శంకర్‌పల్లి: దొంతాన్‌పల్లిని మున్సిపాలిటీలో కలుపొద్దంటూ సోమవారం గ్రామస్తులు ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. మున్సిపాలిటీ వద్దు...గ్రామ పంచాయతీ ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ పంచాయతీ గతంలోమహారాజ్‌పేట గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామంగా ఉండేదని, ప్రత్యేక పంచాయతీ ఏర్పడి ఐదేళ్లకూడా కాలేదన్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న గ్రామాన్ని మోకిల కేంద్రంగా మున్సిలిటీగా ఏర్పాటు చేస్తామని కొద్ది మంది నాయకులు ప్రకటణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆందదోళన కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజీజ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సంజీవ, నాయకులు రాజు, సుధాకర్, అబ్బు, ప్రభాకర్, సయ్యద్, శ్రీను, రాజు, అశోక్ పాల్గొన్నారు.

ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదు

పంచాయతీ కార్మికుల ఆందోళనకు బీఎస్పీ, సీఐటీయూ నాయకుల సంఘీభావం



షాద్‌నగర్: రోడ్డుపై కార్మికుల భోజనాలు

షాద్‌నగర్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు సోమవారం వంటా–వార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 రోజులుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంగయ్య, సరిత, నర్సింలు, మల్లేశ్, వెంకటయ్య, పుష్పమ్మ, యాదమ్మ, మంగమ్మ, రుకమ్మ, ముత్యాలు, తారమ్మ, బద్రీనాథ్, నర్సింలు, యాదయ్య, గోపాల్, పాండు, శ్యామలమ్మ, పార్వతమ్మ, లక్ష్మమ్మ, మైసమ్మ, ప్రమీల, చంద్రమ్మ, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

కొత్తూరు: పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీఎస్పీ మండల అధ్యక్షుడు కృష్ణ సోమవారం మున్సిపల్ కమిషనర్ వీరేందర్, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు ధర్నా చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, విష్ణు, సుదర్శన్, రంజిత్, పవన్, రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుల సంఘీభావం

కేశంపేట: పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు హరికుమార్ అన్నారు. పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బీఎస్పీ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం పంచాయతీ కార్మికులతో కలిసి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ కోశాధికారి భీమయ్య, జగన్, శ్రీనివాస్, ప్రభు, నరేశ్, మల్లేశ్, చంద్రయ్య, సురేశ్, ప్రశాంత్, నరేశ్, శివరాజు, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించాలి

మొయినాబాద్‌రూరల్: పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, సీఐటీయూ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆందోళనలో భాగంగా సోమవారం వంటా–వార్పు కార్యక్రమం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రత్నం, భారతమ్మ, లక్ష్మి, సుధాకర్, మైఖేల్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ


కొందుర్గు: మండలంలోని ఆగిర్యాల గ్రామానికి చెందిన నిర్మలయ్య వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు వాగులోపడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రాజు, నాయకులు కృష్ణయ్య, మహ్మమద్ సుల్తాన్, మహ్మమద్ జాకీర్, ఈశ్వర్, యాదగిరి, చిన్నయ్య. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చేవెళ్ల: ఫొటో గ్రాఫర్ల సంఘం జిల్లా సభను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. ఈ నెల 8న శంషాబాద్‌లో నిర్వహించే ఈ సమావేశానికి సబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం ఎమ్మెల్యే కాలె యాదయ్య తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఫొటో గ్రాఫర్ల సంఘం అభివృద్ధికి సహకారం అందిస్తానని చెప్పారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- ఎంపీపీ రవీందర్‌యాదవ్
- మృతుడి కుటుంబ సభ్యులకు రూ.2లక్షల ఆర్థికసాయం



ఆర్థికసాయం అదజేస్తున్న ఎంపీపీ తదితరులు

కేశంపేట: బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ కార్యకర్త పోగుల జంగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఎంపీపీ రూ.లక్ష, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్ రూ.20వేలు, వార్డు సభ్యుడు యాదగిరి రూ.20వేలు, సర్పంచ్ సావిత్రి రూ.15వేలు, ఉప సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ యాదయ్య, రాములు రూ.10 చొప్పున, శ్రీనివాస్‌గౌడ్ రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ నగదును సోమవారం ఎంపీపీ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ గౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్, పర్వత్‌రెడ్డి, ఆంజనేయులు, నర్సింలు, మల్లయ్య, సుదర్శన్, అరవింద్, రంగయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

వెంటనే ఐఆర్ ప్రకటించాలి

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌యాదవ్



సభ్యత్వం స్వీకరిస్తున్న ఉపాధ్యాయులు

కొత్తూరు: ఉపాధ్యాయులకు ప్రభుత్వం మధ్యంతర భృతి(ఐఆర్)ను ప్రకటించాలని పీఆర్టీయూ టీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌యాదవ్ డిమాండ్ చేశారు. సంఘం సభ్యత్వ వారోత్సవాల్లో భాగంగా ఆయన సోమవారం కొత్తూరు, నందిగామ మండలాల్లో ఉపాధ్యాయులతో సభ్యత్వాలను నమోదు చేయించారు. అనంతరం గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రేషనలైజేషన్ చేసి ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లను చేపట్టాలన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. 2003కు చెందిన ఉపాధ్యాయులకు ఓపీఎస్ మంజూరు చేయడంతో పాటు ఉపాధ్యాయులందరికీ ఈహెచ్ఎస్ కార్డు అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పీఈటీల నియామకం, బదిలీలు, ప్రమోషన్స్‌ను చట్ట ప్రకారం చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించని పక్షంలో ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు విజయ్‌సాగర్, ఆంజనేయులు, రాఘవేందర్, ప్రభాస్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను మంజూరు చేయాలి

కేశంపేట: ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని కొత్తపేట జెడ్పీహెచ్ఎస్‌లో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాససాగర్ ఆధ్వర్యంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ సందర్భంగా గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న రెండు డీఏలను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అబ్దుల్‌గోరి, విజయ్‌సాగర్, అంజన్న, రాఘవేందర్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఈహెచ్ఎస్ పకడ్బందీగా అమలు చేయాలి

మొయినాబాద్: ప్రభుత్వం వెంటనే మధ్యంతర భృతిని ప్రకటించాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండలంలోని పలు పాఠశాలల్లో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బందయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, నాయకులు వేణుగోపాల్, నరేందర్ రెడ్డి, యాదగిరి, లక్ష్మణ్, రాములు, నారాయణ గౌడ్, వాణిశ్రీనర్సింహ్మారావు, రేణుక, ఉపాధ్యాయులు వెంకటనర్సింలు, వెంకట్‌రాంరెడ్డి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పరిరక్షణకు చర్యలు

చెత్తను కుండీల్లో వేయడం ద్వారా ఈగలు, దోమలు వృద్ధి చెందుతాయి. పారిశుద్ధ్య సిబ్బందే ఆటోలు, ట్రాక్టర్లలో ఇళ్ల నుంచి నేరుగా చెత్తను సేకరిస్తున్నారు. కుండీల వద్ద ప్రతీ రోజు బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నాం. దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయిస్తున్నాం. ప్రజలకు అవగాహన కల్పించేందుకు డ్రై డే తదితర ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం. పారిశుద్ధ్య పరిరక్షణకు ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నాం.



- వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం
- మున్సిపల్ కమిషనర్ వీరేందర్

కొత్తూరు: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. రోజుల తరబడి గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఇలాంటి తరుణంలో ప్రజల ఆరోగ్యంతో పాటు పారిశుద్ధ్య నివారణకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు కొత్తూరు మున్సిపల్ కమిషనర్ వీరేందర్ సోమవారం 'సాక్షి' ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్రశ్న: కొత్తూరు మున్సిపాలిటీలో ఎన్ని వార్డులు, జనాభా, విస్తీర్ణం ఎంత..?

జవాబు: 2011 జనాభా లెక్కల ప్రకారం మున్సిపాలిటీలో 14 వేల జనాభా, 25 కాలనీలు, 12 వార్డులు, 2800 నివాస గృహాలున్నాయి. 15.3ఎస్క్వా కిమీ, విస్తీర్ణం ఉంది.

ప్రశ్న: ఎంతమంది శానిటేషన్ సిబ్బంది ఉన్నారు..?

జవాబు: 12 వార్డుల్లో 40 మంది శానిటేషన్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

ప్రశ్న: చెత్త సేకరణకు ఎన్ని వాహనాలు వినియోగిస్తున్నారు..?

జవాబు: పట్టణంలోని ఇళ్లు, వ్యాపార సముదాయాలు, హోటళ్ల నుంచి సేకరించిన చెత్త, ఇతర వ్యర్థాలను తరలించడానికి నాలుగు ఆటోలతోపాటుగా మూడు ట్రాక్టర్లున్నాయి.

ప్రశ్న: పారిశుద్ధ్య నివారణకు ప్రతీ సంవత్సరం ఎన్ని నిధులు ఖర్చు చేస్తున్నారు..?

జవాబు: సుమారుగా రూ.15 లక్షలు ఖర్చు చేస్తున్నాం.

ప్రశ్న: ఫాగింగ్ చేస్తున్నారా, బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారా?

జవాబు: దోమల నివారణ కోసం ఆయా కాలనీల్లో ఫాగింగ్ చేస్తూ.. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి అక్కడ బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నాం.

ప్రశ్న: సేకరించిన చెత్తను ఎక్కడికి వేస్తున్నారు.?

జవాబు: 12 వార్డుల్లో సేకరించిన చెత్తను పట్టణానికి దూరంగా ఉన్న డంప్‌యార్డుకు తరలిస్తున్నాం.

ప్రశ్న: మున్సిపాలిటీలో డ్రైనేజీలు ఎన్ని కిలోమీటర్లు ఉన్నాయి..?

జవాబు: మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులు, 25 కాలనీల్లో సుమారుగా 62 కిలోమీటర్ల మేర డ్రైనేజీ వ్యవస్థ ఉంది.

ప్రశ్న: ఓపెన్ నాలాలు ఉన్నాయా, ఎన్ని రోజులకు శుభ్రం చేస్తున్నారు..?

జవాబు: పట్టణంలో ఎక్కడా ఓపెన్ నాలాలు, పారిశుద్ధ్యం లోపించి వ్యాధులు వ్యాప్తి చెందే హైరిస్క్ కాలనీలు లేవు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం



కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నేతలు

షాద్‌నగర్: కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి సోమవారం షాద్‌నగర్‌లో ఆ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభకు కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హైదరాబాద్ నుంచి షాద్‌నగర్ మీదుగా వెళ్లారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ బైపాస్‌లో వారికి స్థానిక బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ టంగుటూరి విజయ్‌కుమార్, శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, దేపల్లి అశోక్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, వంశీకృష్ణ, మురళి, లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, కిషోర్‌రెడ్డి, శివకృష్ణ, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించండి



శంకర్‌పల్లి: డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

టీపీయూఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సురధీర్

శంకర్‌పల్లి/చేవెళ్ల: ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీయూఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సురధీర్ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ ఖాజామొయినుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంటనే మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కృష్ణ, చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్, చేవెళ్ల, శంకర్‌పల్లి మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్, జంగయ్య, శ్రీను, హరిశంకర్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి బీఆర్ఎస్‌దే అధికారం

చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

మొయినాబాద్‌రూరల్: వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ విజయం సాధించి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. సోమవారం హిమాయత్‌నగర్ చౌరస్తాలోని జేపీఎల్ గార్డెన్‌లో బీఆర్ఎస్ మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చొరవతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ మాజీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కంజర్ల భాస్కర్, ఎంపీటీసీ మాజీ సభ్యులు గోపాల్, పెంటయ్య, సర్పంచ్ రత్నం, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు హన్మంతరెడ్డి, ఉపసర్పంచ్‌ల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తపల్లి తిరుపతిరెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, దారెడ్డి కృష్ణారెడ్డి, మహేందర్ యాదవ్, కొండల్‌రెడ్డి, చలపతి, నీలకంఠం, హన్మంత్‌యాదవ్, యాదయ్య ముదిరాజ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.